




» Schools
» Junior Colleges
» Degree Colleges
» Engineering Colleges
» Medical Colleges
» Pharamacy Colleges
» MBA Colleges
» MCA Colleges
» BCA Colleges
» Polytechnic Colleges
» B. Ed. Colleges
» Nursing Colleges

# ఫార్మాలో ఎం.ఎస్. కోర్సులు



ఫార్మారంగ నిపుణుల కొరత తీర్చటానికి జేఎన్‌టీయూ, ఎలియన్స్ ఇన్‌స్టిట్యూట్‌లు సంయుక్తంగా రెండేళ్ళ ఫార్మా ఇండస్ట్రీ ఓరియెంటెడ్ ఎం.ఎస్. డిగ్రీని అందిస్తున్నాయి.

ఈ కోర్సులో రెండు రకాల స్పెషలైజేషన్లు ఉన్నాయి. 1) ఇండస్ట్రియల్ ఫార్మాస్యూటిక్స్ 2) ఫార్మాస్యూటికల్ ఎనాలిసిస్ అండ్ క్వాలిటీ కంట్రోల్

ఈ కోర్సు సిలబస్ ఫార్మా కంపెనీల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించటం వల్ల ఇక్కడ ఎం.ఎస్. చదివినవారికి ఫార్మా పరిశ్రమలో పెద్దపీట లభిస్తుంది. ఈ కోర్సు చదివినవారికి ఎం.ఎస్. డిగ్రీని జేఎన్‌టీయూ ప్రదానం చేస్తుంది. అమెరికాకు చెందిన పసిఫిక్ విశ్వవిద్యాలయంతో కూడా ఎలియన్స్ ఇన్‌స్టిట్యూట్ ఒప్పందం చేసుకుంది. ఇక్కడ చదువుతున్న ఎం.ఎస్. విద్యార్థులు రెండో సంవత్సరంలో అమెరికాకు వెళ్ళి రిసర్చ్ ప్రాజెక్టు చేసే సౌకర్యం కూడా ఉంది.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అమెరికా ఫార్మారంగ ప్రముఖులు తరగతులు బోధించటం, భారత్‌లోని సీనియర్ ఫార్మా నిపుణులు బోధన ఈ కోర్సులో విశేషాలు. ప్రవేశపరీక్ష రాసి ఉత్తీర్ణులైనవారు ఈ కోర్సులో చేరవచ్చు. వివరాలకు హైదరాబాద్‌లోని ఎలియన్స్ ఇన్‌స్టిట్యూట్‌ను 66663326 నంబర్లో సంప్రదించవచ్చు. వెబ్‌సైట్: **www.allianceinstitute.org**

BACK